మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ /వనపర్తి /జోగులాంబ గద్వాల /నారాయణపేట



# నేటి నుంచి జోగులాంబ వార్షిక బ్రహ్మోత్సవాలు..

## ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ అధికారులు



**అలంపూర్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** ఐదో శక్తి పీఠమైన జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగ జరగనున్నాయి. శనివారం ప్రారంభమై 14వ తేదీన ముగుస్తాయి. శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నాడు ఉదయం 8 గంటల కు స్వామి వారి ఆనతి స్వీకరణ, యాగశాల ప్రవేశం, గణపతి పూజ, పుణ్యాహవచనం, ఋత్విక్ వరునము, మహా కలశ స్థాపన మొదలైన కార్యక్ర మాలు నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటలకు ధ్వజారోహం కార్యక్రమముతో ఉత్సవాలకు అంకురార్పణ చేస్తారు. ఉత్సవాల చివరి రోజు అమ్మవా రు భక్తులకు నిజరూప దర్శనాన్ని దర్శించుకొనుటకు భక్తులు వివిధ రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో తరలి వస్తారు. ఉత్సవాల సందర్భంగా దర్శనా నికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈఓ పురేంద్రకుమార్ శుక్రవారం తెలిపారు.

**జోగులాంబ జాతర..** అలంపూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అమ్మవారి బ్రహ్మోత్సవాలను జోగులాంబ జాతరగా ఎంతో వైభవంగా చేస్తారు. అమ్మవారి నిజరూప దర్శనం సందర్భంగా ప్రతి ఇంటి నుంచి పంచామృత కలశాలతో బయలుదేరి డప్పు వాయిద్యాలు పోతురాజు వేషధారణ నడుమ ఊరు వాడ ఏకమై జోగులాంబ నామస్మరణతో సంబరంగా ఊరేగింపుగా వచ్చి వెంట తెచ్చిన పంచామృతాలతో అమ్మవారిని అభిషేకించి నిజరూపాన్ని దర్శించుకుని తరిస్తారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలి..

## జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

**నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త :** జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ 2024, 25కు సంబంధించిన బడ్జెట్ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయాల్లో మౌలిక వసతుల కల్పనకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.



సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సురేష్‌బాబు 2024,25కు సంబంధించిన గ్రంథాలయ సంస్థ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా జిల్లాలోని గడిమున్కన్‌పల్లి, కున్సి, గోకుల్ నగర్, మాగనూరు, పంచదేవ్‌పాడు, కన్మనూర్, చిన్నజట్రం, ఉందెకోడ్ గ్రామాలలో పౌరపఠన మందరాలను ఏర్పాటు చేసేందుకు సమావేశంలో నిర్ణయించారు. అలాగే జిల్లాలోని అన్ని గ్రంథాలయాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చివరగా 2024,25కు సంబంధించిన బడ్జెట్ రూ. 57,46,500 గ్రంథాలయ సంస్థల బడ్జెట్‌ను సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్‌ఘని, జిల్లా పంచాయతీ మురళి, జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా నూతన అడిషనల్ ఎస్పీగా ఎండి రియాజ్ హుల్‌హక్

**నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త :** జిల్లా నూతన అడిషనల్ ఎస్పీగా ఎండి రియాజ్ హుల్‌హుక్ కొత్తగా నియామకమయ్యారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ నూతన అడిషనల్ ఎస్పీగా శుక్రవారం పదవి బాధ్యతలు తీసుకున్నారు. ఇతను ఇంతకు ముందు రామగుండం పోలీస్ కమిషనరేట్ నుండి బదిలీపై ఇక్కడికి రావడం జరిగింది. అనంతరం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌ని కలిసి పూలమొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీకి ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.



# ఆస్తి పన్ను వసూళ్లలో వేగం పెంచాలి...

**ప్రతి ఇంటికి తిరిగి తాగు నీటి సమస్యను తెలుసుకోవాలి.**
**పారిశుధ్యం, చెత్త సేకరణ పకడ్బందీగా జరగాలి...**
**100 కమర్షియల్ ప్రాపర్టీ ట్యాక్స్ భవనాలను గుర్తించి**
**పున:పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలి..**
**కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్...**

**వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్ను, వాణిజ్య, నివాస వసూళ్లను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి వనపర్తి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణంలో ఇప్పటివరకు కేవలం 27 శాతం మాత్రమే పన్ను వసూళ్లు జరిగాయని మార్చి గడువు లోగా వంద శాతం పన్ను వసూలుకు బృందాలను ఏర్పాటు చేసి వేగంగా పన్ను వసూళ్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. కమర్షియల్ ప్రాపర్టీలను గుర్తించి వాటిని పున:పరిశీలన చేయాలని ప్రతి ప్రాపర్టీకి సంబంధించి పరిశీలిస్తున్న ఫోటోలు,వీడియోలు గ్రూపులో పెట్టాలని వాటికి సంబంధించిన నివేదికను ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఇందుకు మున్సిపల్ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి తాగు నీటి సమస్య ఏమైనా ఉందా అని తెలుసుకొని వాటిని పరిష్కరించటంతో పాటు అట్టి నివేదికను ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. తాగునీటి సరఫరా పై తాను, అదనపు కలెక్టర్ నివాస ప్రాంతాల్లో అక్కడక్కడ పర్యటించి పరిశిలిస్తామని సమస్యలు ఉన్నట్లు తెలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తాగునీటి సంఘరాలో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కారం చేయాలనీ తెలిపారు.స్పెషల్ శానిటూషన్ డ్రైవ్‌లో భాగంగా అధికారులు వార్డుల్లో



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్

తిరిగి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. రోడ్ విస్తరణ పనులు కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు పున:ప్రారంభం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**అగ్రిగోల్డ్ లే అవుట్ సంస్థకి నోటీసులు...**
వనపర్తి పట్టణ శివారులో నిబంధనలకు విరుద్ధంగా లే అవుట్ వేసి ప్లాట్లు విక్రయించిన అగ్రిగోల్డ్ సంస్థకు లీగల్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 7 రోజుల్లో వివరణ ఇవ్వకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా వనపర్తిలో లేఅవుట్ అయిన లేదా మున్సిపల్ లేఅవుట్ లను పరిశీలిచాలని గ్రామ పంచాయతీ లేఅవుట్ అయిన లేదా మున్సిపల్ లేఅవుట్ అయిన నిబంధనల మేరకు వెంచర్‌లో 10 శాతం ల్యాండ్ రిజిస్ట్రేషన్ గ్రామ పంచాయతీ లేదా మున్సిపాలిటీ పేరున చేసారా లేదా పరిశీలించాలని లేని పక్షంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, ఏఈలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 14న జోగులాంబ ఆలయానికి గవర్నర్ రాక..

**అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు**
**ఆహ్వానించిన జోగులాంబ దేవస్థానం..**



గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్‌కి
అమ్మవారి జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ అధికారులు

**అలంపూర్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** ఈ నెల 14వ తేదీన జోగుళాంబ దేవి వార్షిక బ్రహ్మోత్సవాలకు గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ రానున్నారు.. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ లోని రాజ్ భవన్‌లో ఆలయ ఇఓ పురంధర్ కమార్ , చైర్మన్ చిన్న కృష్ణయ్య, ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ, జోగుళాంబ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బండి శ్రీనివాస్ గవర్నర్ తమిళ సై సౌందర్ రాజన్‌ను కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. అలాగే అమ్మవారి జ్ఞాపికను ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ప్రతినిధులు మాట్లాడుతూ ఏడాదిలో ఒక సారి మాత్రమే జోగుళాంబ అమ్మవారి నిజరూప దర్శనం ఉంటుంది అని అన్నారు. ఆ రోజు అమ్మవారిని దర్శనం చేసుకోవడం మహాభాగ్యం అని చెబుతూ ఆహ్వానించారు.

# నకిలీ పత్రాలతో భూ రికార్డుల తారుమారుకు కుట్ర...

- అర్ధరాత్రి రెవెన్యూ ఉద్యోగి, మాజీ సర్పంచ్ హంగామా
- పహారా కాసిన ఎన్ఎస్‌యూఐ
- పోలీసులకు అప్పగింత

**అచ్చంపేట, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:**తహసీల్దార్ కార్యాలయంలో తమ పనులను, సమస్యలను పరిష్కరించుకు నేందుకు ఉదయం పూట ఎన్నో నెలలు చెప్పులు అరిగేలా తిరిగినప్పటికి కూడా అధికారులు స్పందించకుండా రైతు, ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ రైతులను,ప్రజలను ఇబ్బందులుపెడుతున్న సందార్భాలెన్నో. తహసీల్దార్ కార్యాలయంలో భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు తలలు పట్టుకున్న కూడా రైతన్న సమస్యలు అంత ఇజీగా పరిష్కారానికి పూనుకోవు. అలాంటిది ఓ మాజీ ప్రజా ప్రతినిధితో ఓ రెవెన్యూ అధికారి కుమ్మక్కై అర్ధరాత్రివేళల్లో కార్యాలయ తలుపులు తెరిచి కుల,ఆధాయ ఎత్రాలను చేస్తున్నామంటూ మాయమాటలు చెప్పి కార్యాలయంలో నకిలీ పత్రాలతో భూ రికార్డులను మాయం చేసేందుకు కుట్ర పన్నిన విషయాన్ని బట్టబయలు చేశారు ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు. ఇదంతా ఎక్కడో కాదు. అచ్చంపేట నడిబొడ్డున తహసీల్దార్ కార్యాలయంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకున్న తతంగం. వివరాల్లోకి వస్తే తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఉద్యోగి, మాజీ సర్పంచ్ కలిసి కంప్యూటర్ గదిలో నకిలీ పత్రాలు తయారు చేసి విలువైన భూ పత్రాలను తారుమారు చేస్తున్నట్లు అనుమానించిన ఎన్ఎస్‌యూఐ యూత్ కాంగ్రెస్ నాయకులు గురువారం రాత్రి 12 గంటల సమయంలో వారిని ఈ సమయంలో ఇక్కడ మీకు ఏమి పని ఉందని, ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ బొడ్కనాయక్‌కు కంప్యూటర్ గదిలో ఏం పని ఉందని నిలదీశారు. ఇద్దరిని పోలీసులకు అప్పగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై సీఐ రవిందర్‌ను వివరణ కోరగా అర్ధరాత్రి కార్యాలయంలో హన్మంతు అనే ఉద్యోగి, బొడ్కనాయక్‌లు ఇద్దరు ఉన్నారనే సమాచారం తెలిసిన వెంటనే అత్యావసర పనులు చేసేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలు ఏమైనా ఉన్నాయా అని అడుగడంతో అదేమి లేదని తెలిపారని సీఐ పేర్కొన్నారు.



అర్ధరాత్రి తహసీల్దార్
కార్యాలయంలో మాజీ సర్పంచ్ బొడ్కనాయక్



అర్ధరాత్రి తహసీల్దార్ కార్యాలయంలో
మాజీ సర్పంచ్ బొడ్కనాయక్‌తో ఉన్న రెవెన్యూ ఉద్యోగి

# భార్యను కొట్టి చంపిన భర్త..

**20 ఏళ్ల క్రితం వివాహం**
**అదనపు కట్నం తేవాలని వేధింపులు**
**కేసు నమోదు చేసిన సీఐ**

**గోపాలపేట ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** అదనపు కట్నం కావాలని వేధింపులకు గురి చేస్తూ భార్యను కొట్టి చంపిన వైనం వనపర్తి జిల్లా ఏదుల మండలంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి ఎస్సై హరిప్రసాద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వనపర్తి జిల్లా ఏదుల గ్రామానికి చెందిన పర్వతాలుతో చిన్నముద్దునూరు గ్రామానికి చెందిన చిన్నమ్మతో 20 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక కొడుకు కూతురు ఉన్నారు. కాగా తన తల్లి ఇంటి నుండి అదనపు కట్నంతో పాటు ఆస్తికావాలని భార్య చిన్నమ్మను తరచూ వేధింపులకు గురి చేస్తున్నాడు. ఈనేపథ్యంలో శుక్రవారం తెల్లవారు జామున 4 గంటలకు భార్య చిన్నమ్మను పర్వతాలు బలంగా కొట్టి చంపాడని సీఐ నాగభూషణం రావు దర్యాప్తులో తేలింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిర్వహించి మృత దేహాన్ని బంధువులకు ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు.



మృతి చెందిన చిన్నమ్మ

# ప్రైమరీ స్కూళ్లకు క్రాఫ్ట్ టీచర్లు !

- డిప్యూటేషన్ల పేరుతో అక్రమ బదిలీలు
- ఆరోపిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త :** అక్రమ డిప్యూటేషన్ల పేరుతో విద్యాశాఖాధి తమ ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. మహబూబ్‌నగర్‌లో అవసరం ఉన్న చోట ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై పంపకుండా తమకు ఇష్టం ఉన్న చోటకు ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై పంపిస్తున్నారు. క్రాఫ్ట్ టీచర్లను హైస్కూల్‌కు మాత్రమే కేటాయించాల్సి ఉన్నది. అయితే హైస్కూల్ నుంచి ప్రాథమిక పాఠశాలలకు డిప్యూటేషన్‌పై పంపిస్తున్నారు. అయితే జిల్లా విద్యాశాఖాధికారి ప్రస్తుతం కాంగ్రెస్‌లో ఉన్న ఓ మాజీ యూనియన్ నాయకుడు కలిసి అక్రమ డిప్యూటేషన్ల వ్యవహారం నడిపిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.అయితే పెద్దఎత్తు మాముళ్ల సైతం వసూలు చేస్తున్నట్లు పలువురు ఉపాధ్యాయులు చెబుతున్నారు. భూత్పూర్ హైస్కూల్‌లో, గొల్లపల్లి హైస్కూల్‌లో క్రాఫ్ట్ టీచర్లను బదిలీ చేయడంతో ప్రాథమిక పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఉన్నత పాఠశాలలో క్రాఫ్ట్ వర్క్ నేర్పించాల్సి న టీచర్లను ప్రాథమిక పాఠశాలలకు బదిలీ చేయడంతో అక్కడ ఏం చేయాలో ఉపాధ్యాయులను తోచడం లేదు. వీరే కాకుండా జిల్లా వ్యాప్తంగా చాలా మంది ఉపాధ్యాయులను డీఈవో అక్రమంగా డిప్యూటేషన్ పేరుతో వారికి ఇష్టం స్థానాల్లో బదిలీ చేస్తూ వసూళ్ల పర్వం కొనసాగిస్తున్నట్లు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

# కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఖాయం..

**పార్లమెంట్ పరిధిలో సమస్యలు సాకారం..**
**కార్నర్ సమావేశంలో సిడబ్ల్యుసి ప్రత్యేక**
**ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి,ఎమ్మెల్యే జీఎంఆర్**

**కొత్తకోట,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు.మదనాపురం మండల కేంద్రంలో శుక్రవారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కాంగ్రెస్ న్యాయ యాత్రను చేపట్టి కార్నర్ సమావేశంలో మాట్లాడారు.పదేండ్ల పాలనలో కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజలను అరగోస పెట్టిందని,పథకాలను అమలు చేయకుండా కార్పోరేట్ శక్తులకు అప్పనంగా ప్రజా ధనాన్ని నరేంద్రమోడీ కూడబెట్టారన్నారు.ఆర్థిక మాంద్యాన్ని దెబ్బ తీయడమే కాకుండా,అధిక ధరలను పెంచుతూ మతాల మధ్య చిచ్చులు పెట్టి పాలన సాగిస్తుందన్నారు.ఉద్యోగాలను భర్తీ చేయకుండా విస్మరించిందన్నారు.మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థికి ఓట్లు వేసి ఎంపీగా గెలిపించాలని కోరారు.నూతన భవనాలను నిర్మించి,వనపర్తి రోడ్ రైల్వేస్టేషన్లో ప్రధాన ఎక్స్ప్రెస్‌రైళ్ళను నిలిపేందుకు చర్యలు చేపడుతామని సూచించారు.అనంతరం ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ..దేవరకద్ర నియోజకవర్గ ప్రజలందరూ తమను గెలిపించినట్లే పార్లమెంటు ఎన్నికలలో కూడా కాంగ్రెస్‌పార్టీకి ఓట్లువేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు గజ్జలనాగన్న,ప్రధానకార్యదర్శి జగదీష్,ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ, ఓబిసి మండల అధ్యక్షులు ఆవుల రాఘవేంద్ర,జిల్లా మైనార్టీకార్యదర్శి ఖాజా మైనద్దిన్,ఆయాగ్రామాల నాయకులు, కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న
చల్లా వంశీచంద్‌రెడ్డి పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్



# పాలమూరులో సీఎం సోదరుడు ఫ్లెక్సీలు..

**మహబూబ్‌నగర్‌బ్యూరో,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డి ఫ్లెక్సీలు మహబూబ్‌నగర్ పట్టణంలో రాత్రికి రాత్రి తెలియడం చర్చకు దారి తీసింది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పాలమూరు నుండి పోటీ చేస్తారని ప్రచారం జోరుగా సాగింది. ఈ ఫ్లెక్సీలలో తిరుపతిరెడ్డి ఫొటోతో పాటు జిల్లాలో ఉన్న ఏడుమంది ఎమ్మెల్యేల ఫొటోలు అక్కడక్కడ వెలిశాయి.ఇంకా కొన్నిచోట్ల ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఉన్న ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే పాలమూరు నుండి గతంలో పోటీచేసి ఓడిపోయిన వంశీచంద్‌రెడ్డికి టికెట్ వస్తుందని పాదయాత్ర చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇటీవలే ప్రస్తుత ఎంపి శ్రీనివాస్‌రెడ్డి అన్న కుమారుడు మన్నె జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. టికెట్ కోసం మరో ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విషయం అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ నేతల్లో అయోమయం నెలకొంది. పార్టీ నుంచి టికెట్ ఎవరికి ఇస్తారు ఎవరు నెగ్గుతారు అనే విషయం కాంగ్రెస్ నాయకులు తర్జన భర్జన అవుతున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనాధికారి కార్యాలయం నుండి పాలమూరు అదనపు కలెక్టర్‌కు ఫ్లెక్సీలను తొలగించాలని సమాచారం అందించారు. దీంతో పట్టణంలో ఉన్న ఫ్లెక్సీలు అన్ని కనబడకుండా మున్సిపల్ అధికారులు తొలగిస్తున్నారు. ఫ్లెక్సీల దుమార ఎంతవరకు దారితీస్తుందో వేచి చూడాల్సిందే.




మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన తిరుపతిరెడ్డి ఫ్లెక్సీ

# కురుమన్న కొండకు భక్తుల తాకిడి..

**చిన్నచింతకుంట,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త :** మాఘమాసం ప్రారంభానికి ఒకరోజు ముందు మౌని అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు శ్రీ కురుమన్న కొండకు పోటెత్తారు. శనివారం ఉదయం నుంచే భక్తులు ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలలో శ్రీ కురుమూర్తి కొండకు చేరుకున్నారు. కొండ దిగువ నుంచి ప్రధాన క్యూలైన్లలో స్వామివారి ప్రధానాలయం వరకు బారులు తీరి శ్రీ కురుమూర్తి వాస గోవిందా... గోవిందా అంటూ స్వామివారి నామస్మరణతో కురుమతి గిరులు పులకరించాయి. స్వామివారి ప్రధానాలయంలో శ్రీ కురుమూర్తి స్వామి వారిని భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

**నీళ్ల లేని కోనేరు భక్తుల అసహనం..**
ప్రతి అమావాస్యకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి శ్రీ కురుమూర్తి స్వామి దర్శనానికై వేలాదిగా భక్తులు తరలివస్తారు.స్వామి వారిని దర్శించుకునే ముందు స్వామివారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని ఇక్కడ భక్తుల విశ్వాసం.కానీ దేవస్థాన అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రతి అమావాస్యకు స్వామివారి కోనేరు నీరు లేక వెలవెల పోవడంతో భక్తులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. అమావాస్యకు రెండు రోజుల ముందు స్వామివారి పుష్కరిణి నీటితో నింపాలని భక్తులు కోరుతున్నారు.కానీ దేవస్థాన అధికారుల నిర్లక్ష్యం కారణంగా స్వామివారి పుష్కరిణి ఉనికి కోల్పోయేలా చేస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా దేవస్థాన అధికారులు స్వామివారి పుష్కరిణిలో అమావాస్యకు రెండురోజుల ముందు నీటితో నింపాలని భక్తులు కోరుతున్నారు.



నీళ్లు లేక వెలవెలబోతున్న స్వామివారి పుష్కరిణి



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

# మహిళా స్వీపర్‌పై అత్యాచారయత్నానికి ఒడిగట్టిన సూపర్‌వైజర్..

- సూపర్‌వైజర్‌కు దేహశుద్ధి చేసిన స్వీపర్ కుటుంబ సభ్యులు
- సూపర్‌వైజర్‌పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కళాశాల ముందు నిరసన తెలిపిన స్వీపర్లు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ స్వీపర్‌గా పనిచేస్తున్న మహిళాపై సూపర్‌వైజర్ మహేష్ అత్యాచారయత్నం చేసిన సంఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం. గురువారం మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో హౌసింగ్ బోర్డులోని ఔట్ సోర్సింగ్ సెక్యూరిటీ కార్యాలయం శుభ్రం చేయాలని పిలిపించి ఒంటరిగా ఉన్న స్వీపర్‌పై మెడికల్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ విభాగంలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న బిజినపల్లి మండలం పాలెం గ్రామానికి చెందిన మహేష్ ఆమెపై అత్యాచారం చేయబోగా కేసులు వేస్తూ కార్యాలయ తలుపులు తెరుచుకొని బయటకు పరుగులు తీసింది. శుక్రవారం బాధితురాలు కుటుంబ సభ్యులకు, తోటి సిబ్బందికి జరిగిన సంఘటన గురించి వివరించింది. అనంతరం మెడికల్ కళాశాల ముందు అందు కలిసి మహేష్‌కి దేహశుద్ది చేశారు. ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునారవృతం కాకుండా మహిళా స్వీపర్లకు రక్షణ కల్పించాలని, నిందితుడిని కఠినంగా శిక్షించాలంటూ నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఏఐటీయూసీ అనుబంధ సంఘం కావడంతో వీరికి మద్దతుగా ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు. మెడికల్ కళాశాల ముందు భైఠాయించి అత్యాచారయత్నానికి ఒడిగట్టిన మహేష్‌పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాల అధికారులు పోలీసులకు సమాచారమందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




కళాశాల ముందు నిరసన తెలుపుతున్న స్వీపర్లు

## వార్త ఎఫెక్ట్ ..
## మంచినీళ్లు పైప్ లైన్ లికేజీ
## మరమతలు చేసిన మున్సిపల్ సిబ్బంది..





పైపులైన్ లీకేజు నీ మరమ్మతులు చేసిన మున్సిపల్ సిబ్బంది

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త :** వనపర్తి జిల్లా గాంధీ చౌక్ మహమ్మద్దియా లైన్ నాగన్న ఇంటిదగ్గర మంచినీళ్ల పైప్ లైన్ లీకేజ్ కావడం వల్ల రహదారి మొత్తం నీళ్లతో పరాదుతున్నటు మున్సిపల్ కమిషనర్ కంప్లైంట్ చేయగా వెంటనే,మున్సిపాలిటీ ఉద్యోగాలు పంపించి మరమ్మతులను చేయించడం జరిగింది.ఈ యొక్క లీకేజీని తక్షణమే సరిచేసినా మున్సిపల్ కమిషనర్ కి ధన్యవాదాలు తెలిపారు.కాలనీవాసులు,ప్రజల సౌకర్యవంతంగా ఉండే విధంగా అన్ని విధాలుగా ముందుంటామని అన్ని అయినా కాలనీవాసులుతో తెలియజేశారు.

## పారిశుద్ధ్య వారోత్సవాలు విజయవంతం..



**గోపాలపేట,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** గోపాలపేట మండల కేంద్రంలోని శుక్రవారం మండల పరిషత్ ఆధ్వర్యంలో ఎంపీడీవో హుస్సేన్ అప్ప అధ్యక్షతన వారోత్సవాలు జరిగాయి.గ్రామపంచాయతీ కార్మికులచే జిల్లా పరిషత్ పాఠశాల పరిసరాలు ప్రభుత్వ కార్యాలయంలో చెప్పడం జరిగింది.మండల కేంద్రంలోని పలు కాలనీలో పరిశుద్ధ పనులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పరిశుద్ధ కార్మికులు సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా శ్రీ పురందరదాసుల ఆరాధన ఉత్సవాలు



**మల్దకల్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** అపరోక్ష జ్ఞానులు నారదాంతులైన శ్రీ పురందరదసుల ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గద్వాల, మల్దకల్‌లో జరిగిన ఉత్సవాలలో వేద పాఠ శాలలోని విగ్రహానికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం శేషదాసుల సన్నిధానంలో పల్లకి సేవలో స్వామివారి ఉత్సవ విగ్రహానికి ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు,ఈవో సత్యచంద్రారెడ్డి, ధీరెం ద్రదాస్, రమేష్ ఆచారి,రవి,బాబురావు, నాగరాజు శర్మ, మనోహర్‌రావు, శ్రవణ్, అశోక్, వాసవి మాత దేవాలయ అర్చకులు తిరుమలరావు,జోషిశ్రీకాంత్ భక్తులు తదితరులు పాల్గొన్నారు. గద్వాలోని చౌకాలయ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రాణేశాచారి ఆధ్వర్యంలో పురంధర దాసుల ఆరాధన నిర్వహిం చారు.కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు భక్తులు హాజరయ్యారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు..

**కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎడ్ల రాజు**



**నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యంగా నారాయణపేట జిల్లాను వెనుకబడిన ప్రాంతంగా గుర్తించి ఈ ప్రాంతానికి చిరకాల కాంక్ష అయినటువంటి 69 జిఓ కొడంగల్, నారాయణపేట, మక్తల్ ఎత్తిపోతల పథకం అమలు చేసినందుకుగాను నారాయణపేట ప్రజల తరపున రైతాంగం తరపున నారాయణపేట తరపున స్థానిక ఎమ్మెల్యే పర్ణికరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంఛార్జి కుంభం శివకుమార్‌రెడ్డికి, కోటకొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపున్నామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రాజు తెలిపారు.

## పరీక్ష కేంద్రానికి గంట ముందే హాజరు కావాలి..

**ప్రిన్సిపాల్ డి. బాలస్వామి**



**లింగాల,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త :** ఆదివారం 11న జరిగే 5వ తరగతి 2024,25 ప్రవేశానికి పరీక్షలు వ్రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందే హాజరు కావాలని ప్రిన్సిపాల్ డి.బాలస్వామి కోరారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో 456 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 11 గం.ల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, ప్యాడ్, బ్లూ లేదా బ్లాక్ పెన్, ఆధారం కార్డు, వాటర్ బాటిల్ తమ వెంట తీసుకుని పరీక్ష కేంద్రానికి రావాలని కోరారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకుని ప్రశాంతంగా పరీక్ష వ్రాయాలని కోరారు.

## పోక్సో చట్టంపై అవగాహన..



**నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త :** బొమ్మన్‌పాడులోని స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉమెన్ అండ్ చైల్డ్ డిపార్టుమెంట్ నిర్వహించిన అవగాహన సదస్సులో భాగంగా చైల్డ్ హెల్ప్ లైన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నర్సింహులు పాల్గొన్నారు. పిల్లల నుద్దేశించి మాట్లాడుతూ లవ్ అండ్ అట్రాక్షన్‌కు లోను కాకూడదని, దీనివల్ల జీవితం అంధకారంలోకి నెట్టివేయబడుతుందని మంచి ఆలోచనలతో మంచి లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. పిల్లలకు ఫోక్సో చట్టం గురించి వివరించారు. ప్రతి ఒక్కరు చదువుకు దూరం కాకూడదని బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండేటట్టు చూసే బాధ్యత మన అందరిదన్నారు. చైల్డ్ మ్యారేజ్ చేసుకోవడం వల్ల ఎదురయ్యే సమస్యల గురించి వివరించారు.చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్‌వైజర్ యమున మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్‌లైన్ ఉపయోగించే విధానం,ఉమెన్ అండ్ చైల్డ్‌వెల్ఫేర్ డిపార్టుమెంట్ పిల్లలకు కల్పించే సదుపాయాల గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చోరీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..



**వెల్దండ, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:**మండలంలో జరుగుతున్న చోరీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రవి తెలిపారు. మండల పరిధిలోని కొట్ర గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం దొంగతనాల పట్ల అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవి మాట్లాడుతూ గ్రామంలో ఎవరైన అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని గ్రామస్తులకు సూచించారు. చోరీల నియంత్రణకు గ్రామంలో దాదాపు సీసీ కెమెరాలను గ్రామ మాజీ సర్పంచ్ పొనుగోటి వెంకటేశ్వర్‌రావు సహకారంతో ఏర్పాటు చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు. సీసీ కెమెరాల నిఘా వల్ల గ్రామంలో చోటు చేసుకునే సంఘటనలను తెలుసుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాములు, కొట్ర గ్రామ సేవా సమితి అధ్యక్షులు పొనుగోటి రవీందర్‌రావు, గ్రామస్తులు కడారి కృష్ణయ్య, జంగయ్యయాదవ్, చెన్నయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## శాలీవాహన గ్రామ కమిటీ ఎన్నిక



**వెల్దండ, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:**మండల కేంద్రంలో కుమ్మరి (శాలీవాహన) సంఘం సభ్యులు సమావేశమై గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా గంగాపురం భీమయ్య, ఉపాధ్యక్షులుగా మసిగండ్ల దశరథం, ప్రధాన కార్యదర్శిగా గంగాపురం కృష్ణయ్యలను ఎన్నుకున్నారు. రెవెన్యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి గంగాపురం పాండు, మండల మాజీ అధ్యక్షులు వెంకటేష్‌లు నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి స్వీట్లు తినిపించారు.

# గావ్ చలో గర్ చలో కార్యక్రమంలో బిజెపి నాయకులు..





రేవల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**రేవల్లి, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:**రేవల్లి, గావ్ చలో గర్ చలో కార్యక్రమంలో భాగంగా రేవల్లి మండల కేంద్రంలో బిజెపి పార్టీ నాయకులు పర్యటించారు.శనివారం రేవల్లి గ్రామ బూత్ అధ్యక్షులు లింగస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి మరియు బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పెబ్బేటి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ను మరియు డ్యూటీ నర్సులను హాస్పిటల్కు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకుందాం ఆసుపత్రిలో వసతులు మరియు రావాల్సిన సిబ్బంది అందుబాటులో ఉన్న మందులు రక్తపరీక్షల గురించి అడిగారు అదేవిధంగా ఆయాలకు జీతాలు రావడంలేదని తెలుసుకున్నాయన వెంటనే సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడారు అనంతరం ప్రభుత్వ పాఠశాలలో వంటలు చేసే వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు.ప్రధానోపాధ్యయులు ప్రసాద్‌తో మాట్లాడి పాఠశాలలో గల వసతులపై చర్చించారు.అనంత రం గ్రామంలో అంగన్వాడి కేంద్రాలను మహిళా సంఘ భవనాన్ని పరిశీలించారు.గ్రామంలో గల సర్పంచులను పెద్ద మనుషులను యువకులను కరోనా కష్టకాలంలో మోడీ వ్యాక్సినేషన్ మరియు ఉచిత బియ్యం పంపిణీ చేశారని. అనంతరం ప్రజల కోసం పరితపించే మహోన్నతమైన వ్యక్తి నిరంజన్ మోడీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు అజయ్ గౌడ్ ఉగ్గ మల్లేష్ జిల్లా బీజేవైఎం కార్యదర్శి పరశురాం మరియు బ్రహ్మం చారి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి రాము మండల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో ఘనంగా వాసవిమాత పల్లకిసేవ..

**- అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు**



వాసవిమాతకు పూజలు చేస్తున్న భక్తులు

**దేవరకద్ర,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా ఈ పూజలు నిర్వహించారు.అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మధ్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

**ఘనంగా కుంకుమార్చన..** దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామ పారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పంచామతాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించారు. మహామంగళ హారతి, ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి,మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## భూత్పూర్ శ్రీరామలింగేశ్వరాలయ ప్రాంగణంలో.. నక్షత్ర మొక్కల్ని నాటిన మున్సిపల్ చైర్మన్..!!



**భూత్పూర్,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:**భూత్పూర్‌పట్టణంలో వెలసిన ఎనిమిదిశతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీరామలింగేశ్వరాయ ప్రాంగణంలో శుక్రవారం భూత్పూర్ మున్సిపల్‌చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ నక్షత్ర మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు ఫౌండేషన్ సభ్యులు,బీఆర్ఎస్ నాయకులు తూము శ్రీనివాస్ రెడ్డి,సత్తూర్ అశోక్‌గౌడ్,సత్తూర్ సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు..



**ఇటిక్యాల ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** ఏఐసీసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ను శుక్రవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో ఎర్రవల్లి ఎంపిటిసీ,నీలిలక్ష్మి శ్రీనివాసులు సర్పంచ్, మధు నాయుడు బలరాముడు, బజారన్న, యువరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్, కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి



**వీపనగండ్ల ఫిబ్రవరి9 ప్రభాతవార్త:**తెలంగాణ రైతు సంఘం (ఎఐకెఎస్),ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నాడు గోవర్ధనగిరి గ్రామంలో బిజెపి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసనగా ఈనెల 16న జరిగే గ్రామీణ బంధును జయప్రదం చేయాలని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈసందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ ఏటా దేశంలో 9 కోట్ల ఎకరాల్లోని పంటలు ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే గత పది సంవత్సరాల కాలంలో కరువులు వరదల వల్ల 28,550 కోట్లు విలువ గల పంటలు నష్టపోవడం జరిగిందన్నారు. వీపనగవడ్ల మండలంలోని విస్తారంగా ఉన్న మామిడి తోటలు గత నాలుగు సంవత్సరాల నుండి వివిధ తెగుల వల్ల మామిడి అధిక ఉత్పత్తి లేకపోవడం, సరైన ధరలు లేకపోవడంతో నష్టపోవడం జరిగింది, వారికి నష్ట పరిహారం చెల్లించాలన్నారు. అదేవిధంగా వీపనగండ్ల మండల కేంద్రంలో మామిడి మార్కెట్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, నాలుగు లెబర్ కోర్టులో రద్దు చేయాలని, ఉపాధి హామీ పని దినాలు పెంచి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బంధు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల నాయకులు రవి ప్రసాద్ సంఘాల నాయకులు శంకర్, వెంకటయ్య, బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర ఎస్ఐకి బీఆర్ఎస్ నాయకుల సన్మానం..



**దేవరకద్ర,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** దేవరకద్ర ఎస్ఐ నాగన్నకు శుక్రవారం మండల బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు.దేవరకద్ర ఎస్ఐగా నాగన్న ఇటీవల బాద్యతలు చేపట్టారు.దీంతో బీఆర్ఎస్ నాయకులు ఎస్ఐకు కలసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్‌యాదవ్,కొండ శ్రీనివాస్‌రెడ్డి,కర్ణంరాజు,మున్నూరుబాల్‌రాజ్,ఉమ్మిగారి వెంకటేశ్, సత్యంసాగర్,నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు పల్స్ పోలియో వర్క్ షాప్





వైద్య ఆరోగ్య శాఖ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో సూచనలు చేస్తున్న డిప్యూటీ డిఎంహెచ్ ఏ శ్రీనివాసులు

**వనపర్తి టౌన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ట్రైనింగ్ ఇన్స్టూట్ నందు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు మరియు సూపర్వైజర్స్ డిస్ట్రిక్ లెవల్ పల్స్‌పోలియో వర్క్‌షాప్‌ను డిప్యూటీ డిఎం,హెచ్ఓ ఏ.శ్రీనివాసులు,ఎస్ఎంఓ డాక్టర్ అజార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, వచ్చే నెల మార్చ్ 3వ తేదీన పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల పిల్లలందరికి పల్స్ పోలియో చుక్కలు వేస్తారు మరి యు మార్చ్ 4,5 తేదీన ఇంటింటికి తిరిగి 3వతేదీ రోజు వేసుకోని పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారు. ముఖ్యంగా ఇటుక బట్టీలు వలస కూలీలు మరియు సంచారజీవనం చేసే వారి పిల్లలకు తప్పకుండ పోలియో చుక్కలు చేయాలని అన్నారు. మరియు జాతీయ నులిపురుగులు నిర్వహణ కార్యక్రమన్ని వాయిదా వేయడం జరిగినది ఈ కార్యక్రమం తేదిని 20.02.2024 కు మార్చబడినది ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ పరిమళ, ఎంసిహెచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల, ఎస్ఓ నారాయ్య, మాస్ మీడియా అధికారి చంద్రయ్య, జల్లు అశోక్ మధు, చంద్రయ్య, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



## దేవరకద్రలో బీఆర్ఎస్ 'లో నల్గొండ పోస్టర్ విడుదల



**దేవరకద్ర,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** దేవరకద్రలో శుక్రవారం ఈ నెల 13న చేపట్టే చలో నల్గొండ పోస్టర్‌ను బీఆర్ఎస్ నాయకులు ఆవిష్కరించారు.ఆ రోజు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్వర్యంలో నల్గొండలో బహిరంగ సభ నిర్వహిస్తున్నారు.దీంతో బీఆర్ఎస్ నాయకులు ఈ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు కుర్వ శ్రీకాంత్‌యాదవ్,కొండ శ్రీనివాస్‌రెడ్డి, కర్ణంరాజు,మున్నూరుబాల్‌రాజ్,ఉమ్మిగారి వెంకటేశ్,సత్యంసాగర్,నరేశ్,రాధాకృష్ణ,యుగేందర్‌రెడ్డి,చల్మారెడ్డి,పురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల బైక్ ర్యాలీ..



బైక్ ర్యాలీలో పాల్గొన్న కార్మికులు

**కొత్తకోట,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** కొత్తకోట భవన నిర్మాణ కార్మికులు తమ సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ శుక్రవారం కొత్తకోట పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ 1979 అంతర్ రాష్ట్ర వలస కార్మికుల చట్టం 1996 భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సమగ్ర కేంద్ర చట్టాలను రక్షించాలని వాటిని ఒకడ్భందీగా అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.కేంద్రము కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని భవన నిర్మాణంలో వాడే ఇసుక ఇటుక సిమెంటు స్టీలు పెయింట్ తదితర ముడి సరుకుల ధరలను నియంత్రించాలని ఆయన కోరారు.1998 చట్టం ప్రకారం సెస్సును నిధులను సమర్ధవంతంగా వసూలు చేయాలని కొత్త సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాలని ఆయన కోరారు.అసెంబ్లీలో ప్రకటించిన లక్ష మోటార్ సైకిల్ లను కార్మికులకు వెంటనే ఇవ్వాలని పెండింగ్లో ఉన్న నష్టపరిహారాలకు తక్షణమే నిధులు విడుదల చేయాలని కోరారు.ప్రమాద మరణానికి ఇస్తున్న 6 లక్షలకు గాను పది లక్షలు ఇవ్వాలని సహజ మరణానికి ఇస్తున్న లక్ష రూపాయల గాను ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేంద్ర చట్టంలో ఉన్న పెన్షన్ స్కాలర్షిప్ల గృహవసతి అడ్డాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు తెలంగాణ శ్రీను,పి.జనార్దన్,అస్కని శ్రీను,ఎం వెంకటయ్య,మండల అధ్యక్షులు కే.వెంకటయ్య,కొత్తకోట టౌన్ అధ్యక్షులు దుప్పటి శ్రీను,కార్యదర్శి కురుమూర్తి,నాయకులు అమ్మపల్లి చిన్న రాములు,ఆంజనేయులు,రవి,నరసింహ,గొల్ల రాములు,వెంకటన్న,కురుమన్న,రవి,రాములు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు 5,000 ఆర్థిక సహాయం



**రేవల్లి,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** రేవల్లి మండలం పరిధిలోని చిర్కపల్లి గ్రామంలో ఆరోగ్యం బాగలేక కొలిమి కాడి రాములు తండ్రి బక్కయ్య మృతి చెందడం చెందాడు.ఈ విషయాన్ని రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడల పర్వతాలు దృష్టికి తీసుకుపోగా ఆయన ఉమ్మడి మండలాల ఇంచార్జ్ సత్య శిలరెడ్డికి విషయం వివరించగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అభయస్తం ద్వారా 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో చిర్కపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పరుశురాములు,ప్రధాన కార్యదర్శి మల్లేష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బంకల శేషయ్య,జి.రామకృష్ణ,డి.వెంకటస్వామి,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డిగోపుల రాజేష్,డి కాశీం,పి.రవి. యాదగిరి రెడ్డి,శ్రీ స్వామి రెడ్డి,కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దేవరకద్రలో ఘనంగా వీరభద్రస్వామి అగ్నిగుండం..

**- సాంప్రదాయరీతిలో గిరిజాకళ్యాణం**



దేవరకద్రలో అగ్నిగుండం నిర్వహిస్తున్న భక్తులు

**దేవరకద్ర,ఫిబ్రవరి09 ప్రభాతవార్త:**దేవరకద్రలో గురువారం రాత్రి శ్రీ వీరభద్రస్వామి అగ్నిగుండం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రతి ఏడాది స్థానిక శివాలయం ఆవరణలో శ్రీ వీరభద్రస్వామి అగ్నిగుండం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.అందులో భాగంగానే ఈ ఏడాది కూడ స్వామి వారి అగ్నిగుండం కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా నందికోల్ల సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం ఖడ్గాలు చదువుతుండగా అగ్నిగుండంలో కణకణలాగే నిప్పులపై భక్తులు నడిచి తమ భక్తిని చాటుకొన్నారు.అలాగే ఆచారం ప్రకారం గురుస్వాములకు సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణప్రజలు,భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు.

**సాంప్రదాయరీతిలో గిరిజాకళ్యాణం..**
దేవరకద్రలో శుక్రవారం తెల్లవారుజామున గిరిజాకళ్యాణం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.స్థానిక శివాలయం ఆవరణలో ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని కన్నులపండువలా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానికులు అధికసంఖ్యలో హాజరయ్యారు.

## ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**ఉప్పునుంతల,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** ఉప్పునుంతల ఎస్సైగా లెనిన్ ఇటీవల బదిలీపై రావడంతో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై లెనిన్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, వెల్టూరు ఎంపిటిసి రెడ్డి రెడ్డి రంగారెడ్డి, మండల కేంద్రంలోని యశోద ఫంక్షన్‌హాల్ ప్రొ॥ కొత్త చిన్నజంగిరెడ్డి, సదగోడు మాజీ సర్పంచ్ వి.మల్లారెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరిశ్రీనివాసులు,బిసి సెల్ మండలనాయకులు మడ్డి తిరుపతయ్యగౌడ్, కాంగ్రెస్‌పార్టీ గ్రామకమిటి అధ్యక్షుడుఅంతటి వెంకటయ్యగౌడ్, ఎస్సీ సెల్ మండలనాయకులు సిహెచ్‌శ్రీనివాసులు,నామినితిరుపతయ్య, పాల్గొన్నారు.



ఎస్సై లెనిన్‌ను సన్మానిస్తున్న ఉప్పునుంతల కాంగ్రెస్ పార్టీ నాయకులు

## ప్రధాని మోడీకి మద్దతుగా నిలవాలి

● బిజెపి జిల్లా అధ్యక్షులు పి.శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి9 ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటువేసి పాలమూరు ఎంపి స్థానాన్ని గెలిపించుకుని ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా నిలవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పల్లెకు పోదాం పదండి అనే కార్యక్రమాన్ని పాలమూరు పట్టణంలోని న్యూగంజ్ ఏరియాలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని రాష్ట్రస్థాయి విజయాలు జాతీయ స్థాయి విజయాలు అనే కరపనరతాన్ని పంపిణీ చేశారు. గత పది సంవత్సరాలుగా దేశంలో నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఆర్టికల్ 370 ఎత్తివేత, 500ల సంవత్సరాల రామ మందిరం భారతదేశ హైందవుల కల సహకారం చేసిన మోడీ చంద్రయాన్ టు ఆదిత్య యల్వ్ మంగలియన్ గగన్యన్ లాంటి అంతరిక్ష అద్భుతాలు, నారి శక్తి వంతం అంటూ మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిన చారిత్రాత్మక బిల్లురూపం షెడ్యూల్డు కులాల నినాదంతో అభ్యున్నతి కోసం



కరపత్రాలు పంపిణీ చేస్తున్న పి. శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి నాయకులు

ఎస్సీ వర్గీకరణ, స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 11 కోట్ల టాయిలెట్ల నిర్మాణం, భారత్ తన శక్తిని చాటేలా అట్టహాసంగా జి 20సమావేశాలు నిర్వహణ లాంటి అనేక విజయాలు మోడీ హయాంలో భారతదేశానికి ప్రపంచ దేశాలలో సైతం గుర్తింపు తెచ్చిన ఘనతప్రధాని నరెంద్రమోడీది అని వారు కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులుపి.సత్యం,మాజీ కౌన్సిలర్ యాదయ్య పాల్గొన్నారు.

## పివికి భారతరత్న అవార్డుపై హర్షం

**కొత్తకోట,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** తెలుగుజాతి గర్వించదగ్గ నేత తెలంగాణ ముద్దుబిడ్డ రాజకీయ అపార చాణిక్యుడు దివంగత నేత మాజీ ప్రధాని శ్రీ పివీ నరసింహారావుకి కేంద్ర ప్రభుత్వం భారత అత్యున్నత పురస్కారమైన భారతరత్న అవార్డు ప్రకటించడం గర్వించదగ్గ విషయమని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దేశ ఆర్థిక సంస్కరణలు పితామహుడు రాజనీతిఘ్నుడు, బహుభాషా కోవిదుడు,ఆర్థిక వ్యవస్థ సాధించి అభివృద్ధికి బాటలు వేశారని తెలిపారు. అత్యున్నత పౌర పురస్కారం దక్కడం యువత తెలంగాణ జాతి గర్వించ దగ్గ క్షణమని తెలుగుజాతికి భారతరత్న నమస్కారం దక్కడం ఇదే తొలిసారి కనుక అభినందనలు తెలిపారు.

## సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

● జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రవినాయక్



**కోయిల్‌కొండ,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** నారాయణ పేట, మక్తల్, కొడం గల్ నియోజకవర్గాలలోని లక్ష ఎకరాలకు సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రవి నాయక్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలో ఆయన విలే ఖరులతో మాట్లాడుతూ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంకు సంబంధించిన జిఓ నంబర్ ఆర్‌టి నంబర్ 14 సైతం విడుదలైందని ఆయన తెలిపారు. ఈ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన నిధులు రూ. 2945,50 కోట్లు మంజూరు కావడం జరిగిందన్నారు. గత ప్రభు త్వం నారాయణపేట కొడంగల్ నియోజక వర్గాలను పూర్తిగా విస్మరిం చిందని ఆయన అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని త్వరలోనే పూర్తిచేసి లక్ష ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ఠకు విరాళం



**కొత్తకోట,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని బై పాస్ సమీపంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠకై శుక్రవారం 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి లలిత జేసిబి రాములు దంపతులు తమ వంతు సాయంగా హిందు వాహిని సభ్యులకు 50,216 రూపాయలను విరాళంగా అందజేశారు.ఇలాంటి మంచి కార్యక్రమంలో నేను పాలుపంచుకువడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఛత్రపతి శివాజీ విగ్రహం కొత్తకోటలో ఏర్పాటు చేయడం హర్షించతగ్గా విషయమన్నారు.హిందువులకు హారాధ్య దైవం ఛత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో హిందు వాహిని శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎఎన్‌ఎంపై వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టిన అధికారులు

**వంగూరు, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** వంగూరు మండలం కొండారెడ్డిపల్లి పల్లె దవాఖానాలో పనిచేస్తున్న ఎఎన్ఎం శకుంతలపై వచ్చిన ఫిర్యాదుకు శుక్రవారం అధికారుల బృందం విచారణ చేపట్టారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ భీమా ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు.పల్లె దవాఖానా ఇన్‌చార్జి ప్రియాంకఎంఎల్‌హెచ్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఎంఎల్‌హెచ్ ప్రియాంకకు సబార్డినేట్‌గా వ్యవహరించాల్సిన ఎఎన్ఎం నేను సీనియర్ నీవే నా క్రింద పని చేయాలం టూ దురుసుగా ప్రవర్తిస్తుందని,ఎఎన్ఎం శకుంతల హైదరాబాద్ నుంచి విధులకు సక్రమంగా హాజరు కాకుండా దురుసుగా ప్రవర్తించి గొడవలకు కారణమవుతుందని,ఎఎన్ఎం జాబ్‌చార్ట్ ప్రకారం ప్రతి రోజు పల్లె దవాఖానాలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రతి బుధవారం చిన్న పిల్లలకు క్లస్టర్ పరిధిలో వ్యాక్సిన్ ప్రొగ్రామ్ లో పాల్గొనాల్సి ఉంటుంది కానీ ప్రతి రోజు సదరు ఎఎన్ఎం ప్రభుత్వ నిబంధనల ప్రకారం హాజరు కావాల్సిన సమయానికి వైద్యశాలకు హాజరు కాకుండా తమ ఇష్టానుసారంగా 11 తర్వాత వచ్చి మధ్యాహ్నం 3గంటల లోపు వెళ్లిపోవడం నిత్యం జరుగుతున్న పనితీరు. వారంలో ఒక్క రోజు పారిశుధ్య అవగాహన, పాఠశాల పరిశుభ్రత లాంటి కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉన్నప్పటికి ఏ ఒక్క రోజు కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం లేదని, విచారణ చేపట్టడానికి వచ్చిన అధికారులకు గ్రామస్తులు,ఆశా వర్కర్లు వివరించారు.అధికారులు విచారణ నిమిత్తం 10.30గంటలకు కార్యాలయానికి వస్తే సదరు ఎఎన్ఎం 12 గంటల తర్వాత విధులకు హాజరు కావడం విశేషంగా మారింది. పల్లె దవాఖానా ఇన్‌చార్జి ప్రియాంకను అధికారులు మొదట గా విచారణ చేశారు. పల్లె దవాఖానా ఇన్‌చార్జి ఎంఎల్‌హెచ్‌గా వ్యవహరిస్తున్నానని తెలిపారు. ఎఎన్ఎం,ఇద్దరు ఆశావర్కర్లు గ్రామంలో గర్భిణీ స్త్రీలకు వైద్య సహాయం అందించాలి కానీ ఎంఎల్‌హెచ్ నువ్వు నాపై సుపిరీయర్ కాదు, ఎఎన్ఎం నేనే సుపిరీయర్ అని, నేను కూర్చొని సీట్లు కూర్చొని అవమానపరుస్తుందని అధికారులకు వివరిం చారు. డాక్టర్ మంజు భార్గవికి ఎంఎల్‌హెచ్ ప్రియాంక, ఆశా వర్కర్లు ఫిర్యాదు చేయగా ఎఎన్ఎంను విచారణ కోరగా ఆమె ఫోన్‌లో దురుసుగా ప్రవర్తించి దుర్భాషలాడుతూ ప్రతి రోజు పల్లె దవాఖానాకు పోవాలంటే నాకు కుటుంబ పరంగా ఇబ్బంది ఉందని ఒత్తిడి చేస్తే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరింపులకు పాల్పడుతుందన్నారు. గ్రామంలో విచారణ జరిపి సదరు ఎఎన్ఎంపై వచ్చిన ఫిర్యాదును, విచారణను జిల్లా అధికారులకు అందజేస్తామని వారు తెలిపారు.



విచారణ చేపడుతున్న అధికారులు

## ఈవీఎంల ఏఫ్ఎల్‌సి ప్రక్రియను పరిశీలించిన ప్రత్యేక అధికారి



ఈవీఎంల నివేదికను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

**ఇటిక్యాల ఫిబ్రవరి9 ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరుగుతున్న ఈవీఎంల ఎఫ్.ఎల్.సి ప్రక్రియను పరిశీలించిన హైదరాబాద్ నుండి వచ్చిన అడిషనల్ సెక్రెటరీ మల్లారెడ్డి. శుక్రవారం జిల్లా కలెక్టొరేట్ కార్యాలయంలో జరుగుతున్న ఎలక్ట్రానిక్ యంత్రాలకు మొదటి లెవల్ చెకింగ్ ను ఈ సందర్భంగా పరిశీలించారు.ఫిబ్రవరి 5 నుంచి 12 వరకు ఈసీఐఎల్ ఇంజనీర్ల 7 మంది బృందం ఆధ్వర్యంలో జిల్లాఓని బియులు, సియూలు, వివిపాట్‌ల యంత్రాలకు మొదటి స్థాయి తనిఖీ ఎఫ్.ఎల్.సి ప్రక్రియనుపరిశీలించి ఏర్పాట్లు అన్ని బాగా ఉన్నాయని ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎఫ్ ఎల్ సి పూర్తి చేయాలనీ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు,గద్వాల తహసిల్దార్ వెంకటేశ్వర్లు, సి సెక్షన్ సూపర్ డెంట్ నరేష్,ఎన్నికల డిప్యూటి తాసిల్దారులు.ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని కలిసిన జడ్పీటీసీ, కాంగ్రెస్ నేతలు



**అలంపూర్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** వడ్డేపల్లి మండలానికి ఇటీవలే నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సంతోష్ కుమార్ ను వడ్డేపల్లి జడ్పీటీసీ కాశపోగు రాజు, కాంగ్రెస్ నేతలు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఎస్సైని శుభాకాంక్షలు తెలిపారు.ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆదేశాల మేరకు కలిసినట్లు వారు తెలిపారు. అనంతరం శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మహేష్,నరేంద్ర వర్మ, శేఖర్, ఆంజనేయులు, లక్ష్మణ్ నరేశ్, రత్నం, రాజు, ఏలియాజర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**కల్వకుర్తిరూరల్, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామానికి చెందిన జక్కుల బాలమ్మ ఇటీవల మృతి చెందినది.బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ బాలమ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి రూ.5వేల ఆర్థిక సహయం అందించారు. ఉప్పల వెంకటేష్ సమకూర్చిన ఆర్థిక సహాయాన్ని జాగృతి జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహయం అందించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పరుశరాములు, సాయిబాబు, రాజేష్, సురేందర్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన జేపీనగర్ గురుకుల విద్యార్థులు

**కల్వకుర్తి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** పట్టణంలోని జయప్రకాష్‌నగర్ గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారనిప్రిన్సిపాల్ ఎస్. దానం తెలిపారు. ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో శనివారం రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన జేపీనగర్ గురుకుల పాఠశాల విద్యార్థులు 9వ తరగతికి చెందిన జయహర్ష, సిద్ధార్థ, 8వ తరగతికి చెందిన రాజేష్,చరణ్‌తేజ,7వ తరగతికిచెందిన రాహుల్‌లు జూనియర్ సబ్ డివిజన్ అథ్లెటిక్స్‌లో శనివారం పాల్గొనున్నట్లు ప్రిన్సిపాల్ దానం తెలిపారు.ఎంపికైన విద్యార్థులనువైస్ ప్రిన్సిపాల్ నరసింహరావు, పీడీ షంషీం అలీ,పీఈటీ రాజేందర్,ఉపాధ్యాయులు దాస్యనాయక్‌లు అభినందించారు.



# ఆశాలకు వేతనాలు విడుదల చేయాలి

◆ సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దీప్లానాయక్, నల్లవెల్లి కురుమూర్తి ◆ కలెక్టరేట్ ఎదుట సిఐటియు ధర్నా



ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న దీప్లానాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** జిల్లాలో పని చేస్తున్న ఆశా వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న రెండు నెలల పారితోషికాలు ఇప్పటి వరకు రాలేదని తక్షణమే విడుదల చేయాలని కలెక్టరేట్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏఓ శంకర్‌కు అందజేశారు. అనంతరం ధర్నానుద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దీప్లానాయక్, నల్లవెల్లి కురుమూర్తిలు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాలకు ఫిక్స్ వేతనం చేస్తామని చెప్పారని డిసెంబర్, జనవరి రెండు నెలల పారితోషికాలు ఇప్పటివరకు రాలేదని వాపోయారు. గత ప్రభుత్వం ఆశాలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదని వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం ఆశాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆరు గ్యారంటీలు అమలులో సర్వేలు చేయించాలని పని భారాన్ని పెంచుతున్నారన్నారు. ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం చేయాలని డిమాండ్ చేశారు. పిఎఫ్,ఈఎస్ఐ ప్రమాద భీమా రిటైర్మెంట్ ఐదు లక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా కార్మికులతో వివిధ రకాలైన రికార్డులనుపెట్టాలని అధికారులువేధింపులు పెడుతున్నారని ఆ వేధింపులను తక్షణమే ఆపాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిఐటియు టౌన్ కార్యదర్శి జి. రాజ్‌కుమార్, ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు సావిత్రి,యాదమ్మ, పద్మ, అమృత,రాజేశ్వరి, మహేశ్వరి, మల్లీశ్వరి, బాలసరస్వతి, లక్ష్మితోపాటు 400ల మంది ఆశా కార్మికులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలు

## నాటిన ప్రతిమొక్కను సంరక్షించుకోవాలి

**ఉప్పునుంతల,ఫిబ్రవరి09 ప్రభాతవార్త:** నాటిన ప్రతి మొక్కను నీరుపోసి సంరక్షించుకోవాలని కొరటికల్ గ్రామ ప్రత్యేకాధికారి అన్నారు. ఈనెల7 నుంచి 15 వరకు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం గ్రీన్‌డేను పాటించారు. గ్రామంలో ప్రధాన రహదారికి ఇరువైపుల నాటిన మొక్కలకు నీరు పోశారు. గ్రామ రహదారులపై మురుగునీరు నిల్వ ఉండకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. తాగునీటి సంపులలో బ్లీచింగ్ పౌడర్‌ను కలిపారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలందరూ డ్రైడేను పాటించాలని కోరారు. పారిశుద్ధ్య కార్యక్రమాలలో గ్రామ, యువజన సంఘాలు, మహిళా సంఘాలు పాలు పంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ లలిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిరెడ్డి వెంకట్‌రెడ్డి, రమేష్‌రెడ్డి,అంగన్‌వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఇదేవిధంగా మండలంలోని దాసరిపల్లి గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారి లక్ష్మణ్‌రావును గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలో పరిశుభ్రత పాటించాలని,పాఠశాల పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగాఉండేలాచూడాలని ప్రజలకు,ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలోగ్రామప్రత్యేక అధికారిలక్ష్మణరావుతో పాటు పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయా గ్రామాల అధికారులు పాల్గొన్నారు.



పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

## యాసంగిలో పంటల నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి

■ వ్యవసాయశాఖ అధికారి నాగార్జునరెడ్డి

**లింగాల,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** రైతులు యాసంగిలో సాగు చేసిన పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి నాగార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వల్లభాపూర్ గ్రామంలో సాగు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు పొలాల్లో తిరిగి సాగు చేసిన పంటలవివరాలను నమోదు చేస్తున్నారని, వారి వద్దకు వెళ్లి పంటల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ విధంగా నమోదు చేసుకోవడం వల్ల కనీస మద్దతుధరకు అమ్ముకునే అవకాశం ఉంటుందన్నారు. మండలంలో ఇప్పటికే వరిపంట 1450 ఎకరాల్లో సాగులో ఉందని తెలిపారు. అదేవిధంగా మొక్కజొన్న పంట 160 ఎకరాల్లో సాగులోఉందని తెలిపారు.కార్యక్రమంలోఏఈఓ శ్రీనిధి,రైతులు పాల్గొన్నారు.



పంటల నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారి

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**ఉప్పునుంతల,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** నియోజకవర్గం, మండలంలోని పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ కలిశారు. అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం సచివాలయంలో ముఖ్యమంత్రి ఛాంబర్‌లో కలిసి నియోజకవర్గం, ఉప్పునుంతల మండల సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. గత ప్రభుత్వ హయాంలో పలు రంగాలు నిర్లక్ష్యానికి గురికావడంతో నియోజకవర్గంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని వాటి పరిష్కారానికి సీఎం కు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. నూతన పరిశ్రమల ఏర్పాటు, విద్య, వైద్యం, వ్యవసాయం,తాగు, సాగునీటి తదితర రంగాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డిని కలిసిన వారిలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, వైద్యశాఖ ఎండి టిఎస్ ఎంఎస్ ఐడిసి కట్ట చంద్రశేఖర్‌రెడ్డి హైదరాబాద్‌తో పాటు డిసిసి ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ వేముల నర్సింహారావు, ఉప్పునుంతల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, అచ్చంపేట జడ్పీటిసి మంత్రినాయక్, బిసి సెల్ అధ్యక్షులు గిరవర్ధన్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డితో కాంగ్రెస్ పార్టీ నాయకులు

## ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నేతలు



**వెల్దండ, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** మండలంలో పలు అభివృద్ధి పనుల కోసం నిధులను మంజూరు చేసి సంక్షేమాభివృద్ధికి పెద్దపీట వేయాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెల్దండ మండలాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీజిల్లా కార్యదర్శి తలసాని వెంకట్‌రెడ్డి, సేవాదల్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, పార్టీ నాయకులు భూపాల్‌రెడ్డి, మహేందర్, రమేష్‌గౌడ్, శివరాజ్‌గౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## చిన్నారులకు నులిపురుగుల మందులు తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ స్వరూప

**వెల్దండ, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** 1 నుంచి 19సంవత్సరాల పిల్లలకు అల్బెండోజల్ మాత్రలు తప్పనిసరిగా వాడాలని వైద్యాధికారి స్వరూప తెలిపారు. వెల్దండ మండల కేంద్రంలోని రైతు వేదిక భవన్‌లో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎంఈఓ శంకర్ నాయక్‌తో పాటు వైద్య శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ పిల్లలు అనారోగ్య భారిన పడకుండా ఉండేందుకు అల్బెండోజల్ మాత్రలు తప్పనిసరిగా వాడాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లకు తలుపులు లేక ఇబ్బంది పడుతున్న రోగులు




ఆర్థో వార్డు 1లో ఓడిపోయిన తలుపులతో బాత్రూంలు

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:** వనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆర్థోవార్డు 1లో ఉన్న కామన్‌టాయిలెట్‌లో తలుపులుఊడి పోయిన 2 మరుగుదొడ్లకు వెంటనే తలుపులుపెట్టాలని పురుషులు మహిళల రోగులకు కలిపికామన్‌టాయిలెట్ ఉందనిచెప్పారు.టాయిలెట్లో 4 మరుగుదొడ్లు ఉండగా,రెండింటికి తలుపులు లేవని, పురుష ులులోనికి వచ్చినప్పుడుమహిళలుఇబ్బందిగురిఅవుతున్నాం,అన్నిరోగులు వాపోయారు.

## 11న ఐదు తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష

**ఇటిక్యాల ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** గురుకులాల్లో 5వ తరగతికి ప్రవేశాలకు గాను నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్ష 11వ తేది ఆదివారం ఉదయం 11 గంటల నుండి గంట వరకు నిర్వహించడం జరుగుతుందని ఇటిక్యాల గురుకుల పాఠ శాల ప్రిన్సిపాల్ తిరుపతయ్య తెలిపారు. విద్యార్థులు పరీక్షకు ఒక గంట ముందే చేరుకోవాలని,హాల్ టికెట్ లో ఏవైనా తప్పులుఉంటే దానికి సంబంధి చిన ఒరిజినల్ మరియు జిరాక్స్ కాపీలు తెచ్చుకోవాలని వారు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

● తెలంగాణ ఎన్జీసీ ప్రాజెక్టు డైరెక్టర్ రాధిక



**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి9 ప్రభాతవార్త:** పర్యావరణాన్ని కాపాడు కుంటూ సుస్థిరమైన జీవన విధానాన్ని ఆచరిస్తేనే మానవాళితో పాటు సృష్టి లోని ప్రాణుల మనుగడ సాధ్యమవుతుందని ఎన్జీసీ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ రాధిక అన్నారు. శుక్రవారం కేంద్ర పర్యావరణ అడవులు వాతావరణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రి సైన్స్ మ్యూజియంలో సుస్థిర జీవన విధానం విద్యార్థుల పాత్ర అన్న అంశంపై ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎన్జీసీ ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ మానవాళి తప్పిదాలతో పాటు నిర్లక్ష్యం కారణంగా వాతావరణ సమతుల్యం దెబ్బతిని కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయన్నారు. జీవవైవిధ్యం కాపాడేందుకు ప్రపంచ దేశాలన్ని సమిష్టిగా కృషి చేస్తున్నాయన్నారు. ఎన్జీసీ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించి పాఠశాల స్థాయిలో గ్రీన్ అంబాసిడర్‌లుగా తీర్చిదిద్ది పర్యావరణ పరిరక్షణ కోసం ప్రయత్నిస్తున్నట్లు ఆమెతెలిపారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మార్పుమన నుండే మొదలవ్వాలని ప్రాజెక్టు డైరెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి జిల్లా సైన్స్ అధికారి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా డిఎస్ఓ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపధ్యాయులు మార్గదర్శనం చేస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. రిసోర్స్ పర్సన్లుగా వెంకటేశ్వర్లు, శృతి ప్రీతమ్ సంతోష్ వ్యవహరించారు. ప్రతిపాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు ఒక ఉపాధ్యాయుడు పాల్గొన్నారు. వ్యాఖ్యాతగా గుముడాల చక్రవర్తిగౌడ్ వ్యవహరించారు.సైన్స్ మ్యూజియంగైడ్ టీచర్ దయాకర్ విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలను ప్రదర్శిస్తూ అవగాహన కల్పించారు.

## కార్మిక, కర్షక సమ్మెను విజయవంతం చేయండి

**చిన్నంబావి,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు తెస్తున్న వాటిని వెనక్కి తీసుకోవాలని దేశవ్యాప్తంగా సమ్మె, గ్రామీణ బందును కార్మిక, కర్షక సంఘాలు సమ్మె, గ్రామీణ బందుకు పిలుపునివ్వడం జరిగింది. శుక్రవారం చిన్నంబావి మండల కేంద్రంలో వ్యకాస సంఘం, సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో షాప్ టు షాప్ కుటుంబాలను కలసి ఫిబ్రవరి 16 సమ్మె కరపత్రాలను పంపిణీ చేస్తూ గ్రామీణ బందుకు, సమ్మెకు సహకరించాల్సిందిగా కుటుంబాలను, షాప్ యజమానులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యకాస సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నాడు రైతు చట్టాలను తీసుకురావడం వలన ఆ చట్టాలు రైతాంగాన్ని,భూమినుంచి దూరంచేసే విధంగా ఉన్నందున పోరాటాల ఫలితంగా రైతు చట్టాలను విరమించుకుని రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధ కోసం చట్టం తెస్తామని నాడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ హామీ ఇచ్చిన నేటికి అమలు పరచలేదని దేశంలో నాలుగు లేబర్ కోడ్ చట్టాలు తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తూ, పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెంచకుండా చట్టాలు తీసుకురావడం జరిగిందని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి ప్రతి సంవత్సరం నిధులను తగ్గిస్తూ ఉపాధి హామీని పూర్తిగా ఎత్తివేసే కుట్ర కేంద్ర ప్రభుత్వం చేస్తుందని, మరోపక్క ప్రభుత్వ రంగ సంస్థలన్ని ప్రైవేట్ వారికి అప్పజెప్పుతూనే ఉందని, ప్రజా వ్యతిరేకవిధానాలను విరమించుకోవాలని ఫిబ్రవరి 16న జరిగే సమ్మె, గ్రామీణ బంధులో పాల్గొని జయప్రదం చేయాలని చిన్నంబావి మండల ప్రజలకు విజ్ఞప్తిచేయడం జరిగింది.కార్యక్రమంలోపాల్గొన్నవారిలో సిఐటియు మండల కన్వీనర్ ఎం.వెంకటేష్, వ్యవసాయకార్మిక సంఘం నాయకులు వెంకటయ్య, పుల్లన్న, సిఐటియు మండల నాయకులు శ్రీను, మహేష్ పాల్గొన్నారు.

## 11న వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆదివారం వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ జూలూరి రమేష్ బాబు తెలిపారు. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవలు, 6గంటలకు అభిషేకం, 8న గీతా పారాయణం,9 వాసవిమాత పారాయణం, 10 గంటలకు పల్లకి సేవ, సామూహిక కుంకుమార్చన, హోమ కార్యక్రమాల అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రమేష్ బాబు పేర్కొన్నారు. అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు.

## విశ్వకర్మ యోజన పథకం కోసం ధరఖాస్తు కౌంటర్లు ఏర్పాటు చేయాలి

**కల్వకుర్తి, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం 18 కులాల చేతి వృత్తిదారులకు, హస్త కళాకారులకు చేయూతనందించేందుకు ప్రధాని మోడీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికి మొదటి విడతగా రూ.1లక్ష నుంచి రూ.3లక్షల వరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణ సదుపాయం అందిస్తుందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గప్రసాద్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెరిఫికేషన్ ప్రక్రియనురాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం అప్పగిస్తుందని, రాష్ట్రంలో మాత్రం విశ్వకర్మ ప్రయోజన పథకాన్ని ప్రజలకు అందించడంలో పూర్తిగా విఫలమైందనిఆయన ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వంచొరవ తీసుకొనిమున్సిపాలిటి, రెవెన్యూ కార్యాలయాల్లోధరఖాస్తు ఫారాలను అందుబాటులోకితీసుకొచ్చి ప్రత్యేకకౌంటర్లద్వారా ధరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఈ పథకంతో బడుగు,బలహీనవర్గాల లబ్ధి చేకూరుతుందన్నారు.

## మున్సిపాలిటిని అన్ని రకాల అభివృద్ధికి కృషి చేస్తా : కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్

**కల్వకుర్తి, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిని అన్ని రకాల అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటిలోని పరిధిలోని 14వ వార్డులో జరుగుతున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. అనంతరం మున్సిపాలిటి పరిధిలోని వివిధ వార్డుల్లో మురుగు కాల్వల్లో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తున్న పనులను పరిశీలించారు. చైర్మన్ వెంట 14వ వార్డు కౌన్సిలర్ బావండ్లమంజుల మధు, కాలనీ వాసులు ఉన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

**అలంపూర్ ఫిబ్రవరి9 ప్రభాతవార్త :** వడ్డేపల్లి మున్సిపాలిటీలోని శాంతినగర్ సరస్వతి విద్యానికేతన్ కారస్పాండెంట్ రవి, మమత దంపతులు ఆధ్వర్యంలో శుక్రవారం గద్వాల్‌లో ఉన్న అందుల ఆశ్రమ పాఠశాల లో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాఠశాలలో ఉన్న 80 మంది విద్యార్థులకు అన్నం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని మా వంతు సాయంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆశ్రమ పాఠశాల లో విద్యను అభ్యసించే విద్యార్థులు, నిర్వాహకులు రవి, మమత దంపతులకు కృతజ్ఞతలు తెలిపి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ సేవా సమితి వడ్డేపల్లి సభ్యులు షేక్ అస్లాం షరీఫ్ ఆశ్రమ నిర్వాహకులు రంగన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## పివికి భారతరత్న ప్రకటించడంపై హర్షం

**కొల్లాపూర్,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** భారత మాజీ ప్రధాని, తెలుగుజాతి ముద్దుబిడ్డ పివినరసింహారావుకు కేంద్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకమైన భారతరత్న పురస్కారాన్ని ప్రకటించినందుకు కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన పలువురు కవులు, రచయితలు హర్షం ప్రకటించారు. కవిగా, రచయితగా, బహుభాషాకోవిదుడుగా,గొప్ప రాజకీయ నీతిజ్ఞుడుగా, పరిపాలనాధ్యక్షుడిగా, అపర చాణుక్యుడిగా,బహుముఖ ప్రజ్ఞను కనబర్చి ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారి కీర్తిని ఇనుమడింపజేసిన పివి నరసింహారావుకు భారతరత్న ప్రకటించడంహర్షించదగ్గ విషయమని తెలుగుభారతిసంస్థ ప్రధాన కార్యదర్శి,సాహితివేత్త శ్రీవేద్ధాం మధుసూదనశర్మ అన్నారు. భారతరత్న అవార్డుకు పివిని ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. హర్షం ప్రకటించిన వారిలో కవులు, రచయితలు డా. గుడేలి శీనయ్య, ఆమనికృష్ణ, వేములకోటయ్య,డా.పి.రామచందర్‌రావు,డా.వి. భాస్కర్‌రావు, డా.ఏడవల్లి నాగరాజు, ఎజ్జు మల్లయ్య, మధుసూదన్‌గౌడ్ ఉన్నారు.

# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

● అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్

**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో కానీ మున్సిపాలిటీలో కానీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం ఐ.డి.ఒ.సి కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులతో కలిసి మున్సిపల్ కమిషనర్లు,మండల ప్రత్యేక అధికారులు,ఎంపీడీవో లు,ఎంపిఓలు,మిషన్ భగీరథ అధికారులతో వేసవిలో తాగు నీటి సమస్య,మహాలక్ష్మి పథకం అన్లైన్ అప్లోడ్,ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల పై వెబెక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.వేసవిలో గ్రామాల్లో,పట్టణాల్లో తాగు నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.హాబిటేషన్ వారీగా తాగు నీటి డిమాండ్ ఎంత,సప్లై ఎంత ఉందో రికార్డు చేయాలని సూచించారు. డిమాండుకు తగ్గ నప్లై లేకుంటే స్థానిక బోర్లు లేదా ఇతర వసతుల నుండి ఏ విధంగా నీరు సరఫరా చేయొచ్చు అనేది ప్రణాళిక చేసుకోవాలని తెలిపారు.మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకులను నెలలో 3 సార్లు శుభ్రం చేయాలని,శుభ్రం చేసినప్పుడు రిజిష్టర్ లో నమోదు చేసి సాక్షులతో సంతకాలు చేయించాలని తెలియజేశారు.ప్రతి నెల 1,11,21వ తేదీలలో ట్యాంక్ శుభ్రం చేయాల్సి ఉంటుందన్నారు.తాగు నీటి శుభ్రత కొరకు మూడు నెలలకు సరిపడా బ్లీచింగ్,లైమ్ కొనుగోలు చేసి మోతాదు ప్రకారం వాడాలని తెలియజేశారు.తాగు నీరు ఎక్కడ వృధాగా పోకుండా ట్యాబ్‌లు బిగించాలని చెప్పారు.ఫిబ్రవరి 15 వ తేదీన ప్రత్యేక గ్రామ సభ ఏర్పాటు చేసి గ్రామంలో మత్తు పదార్థాలు,గుట్కా వాడకం జరుగుకుండా,దాని దుష్పరిణామాల పై అవగాహన కల్పించాలని ఆదేశించారు.మహాలక్ష్మి దరఖాస్తులను గడువులోగా ఇంటింటికీ వెళ్లి పరిశీలన పూర్తి చేసి అన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు.మహాలక్ష్మి పరిశీలననెమ్మదిగా జరగటంపై ఆగ్రహంవ్యక్తం చేశారు.యుద్ధప్రాతిపదికన పరిశీలన పూర్తి చేయాలని సూచించారు. డి.పి.ఒసురేష్,మిషన్‌భగీరథఎస్.ఈ.జగన్మోహన్ రెడ్డి,ఈ.ఈ. మేఘా రెడ్డి,డి.ఆర్డీవో పి.డి నర్సింహులు,మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి,ఎంపీడీవో కు,ఎంపి ఒలు ,ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

▸▸ జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత ▸▸ కెటిదొడ్డి గురుకుల బాలుర పాఠశాలను తనిఖీ చేసిన జడ్పీ ఛైర్‌పర్సన్



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్

**కెటిదొడ్డి,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల నియోజకవర్గంలోని కెటిదొడ్డి మండలానికి సంబంధించిన ర్యాలంపాడు రిజర్వాయర్ సమీపంలో ఉన్న మార్లబీడు గ్రామంలో కొనసాగుతున్న కెటిదొడ్డి మండల గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులకు తమకు హాస్టల్‌లో మెను ప్రకారం పౌష్టికాహారంతో కూడిన భోజనం పెట్టడం లేదని బుధవారం గురుకుల పాఠశాల విద్యార్థులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లేందుకు రోడ్డెక్కారు. విషయం తెలుసుకున్న జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత శుక్రవారం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు విద్యార్థులకు మెను ప్రకారం కాకుండా ఇష్టానుసారంగా భోజనం అందిస్తున్నారని దీంతో సక్రమంగా బోజనం చేయకుండా ఆకలితో పస్తులుండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పాఠశాల ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, విద్యార్థులకు నెలనెలా అందించాల్సిన మెస్ ఛార్జీలు కూడా సక్రమంగా అందించకపోవడంతో తమను చూసేందుకు వచ్చిన మా తల్లిదండ్రులతోనే సబ్బులు, ఇతరత్రా వస్తువులు తెప్పించుకోవాల్సి వస్తుందని అన్నారు. మాకు నెల నెలా ప్రభుత్వం అందజేసే కాస్మొటిక్ చార్జీలు ఇవ్వకుండా ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా లేట్‌ఫీజు అంటూ విద్యా ర్థుల నుంచి ఫైన్‌ల రూపంలో దాదాపు 200లు వసూలు చేస్తున్నారని వాపోయారు. ముఖ్యంగా పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న క్రమంలో మాకు సరైన భోజనం లేకపోతే ఖాళీ కడుపులతో ఎలా చదివేదని, ఒక్కోసారి ఖాళీ కడుపుతో ఉంటూ చదువుపై ఆసక్తి చూపలేకపోతున్నామని ఆవేదన చెందారు. అందుకే ఈ విషయాలను ఎలాగైనా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడానికే తాము రోడెక్కి నిరసన తెలపాల్సి వచ్చిందని అన్నారు.

## పాలమూరు న్యాయయాత్ర కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న వంశీచంద్‌రెడ్డి

పార్లమెంట్ ఎంపిగా చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించుకుందాం : దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి



ప్రజలకు అభివాదం చేస్తున్న చల్లా వంశీచందర్‌రెడ్డి

**అడ్డాకుల,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్‌రెడ్డి తలపెట్టిన పాలమూరు న్యాయ యాత్ర శుక్రవారం అడ్డాకుల మండల కేంద్రం బస్టాండ్ దగ్గర కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ యాత్రలో దేవరకద్ర నియోజకర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చల్లా వంశీచంద్‌రెడ్డిని ఎంపిగా కష్టపడి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారంటీలను గృహజ్యోతి రూ. 500లకే గ్యాస్ సిలిండర్ త్వరలోనే అమలవుతున్నాయని, మిగతా స్కీములు కూడా వంద రోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభు త్వమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరు ఏం చేయలేరని స్పష్టం చేశారు. కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని 7 లక్షల కోట్లు భారం మోపారని వెల్లడించారు. కాళేశ్వరం అవినీతి కెసిఆర్ ప్రభుత్వాన్ని కూలగొట్టిందన్నారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలో శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు తెలంగాణ హక్కు అని ఈ ప్రాజెక్టులు వదులుకునేందుకు రాష్ట్రం సిద్ధంగా లేరని అన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళ్తున్నామని అన్నారు. రాముడి పేరుతో మోదీ రాజకీయ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి, టౌన్ అధ్యక్షులు రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీష్, పిసిసి సెక్రెటరీ అరవింద్‌రెడ్డి, జిల్లా కిసాన్ అధ్యక్షులు నాగిరెడ్డి, జిల్లా కార్యదర్శి విజయ్‌మోహన్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శకుంతలమ్మ, లలితమ్మ, మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ, మండల యూత్ అధ్యక్షులు శరత్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, గంగుల శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పియు అధ్యాపకుడు రవికుమార్‌కు డాక్టరేట్

**అలంపూర్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** పాలమూరు విశ్వ విద్యాలయంలో ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విభాగంలో గత 10 సంవత్సరాలకు పైగా అధ్యాపకుడిగా సేవలందిస్తున్న ఎస్ రవికుమార్ కు డాక్టరేట్ పట్ట ప్రకటిస్తున్నట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి తెలియజేశారు. జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం, అమరవాయి గ్రామ నివాసి అయినా కీర్తిశేషులు శివన్న మరియు చెన్నమ్మల కుమారుడు రవి కుమార్ కడు నిరుపేద వ్యవసాయ కూలి కుటుంబంలో జన్మించి అత్యంత పట్టుదల క్రమశిక్షణతో పేదరికి జయించి ఉస్మానియా విశ్వవిద్యాలయంలోఎమ్మెస్సీ తో పాటు పీహెచ్‌డి పట్టా అందుకున్నారు. 2013 నుండి పాలమూరు యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగంలో ఆచార్య డి.ఎపద్మావతి పర్యవేక్షణలో సింతసిస్ అండ్ డిఎఫ్‌టిస్టడీస్ ఆఫ్ బయోలజికల్ యాక్టీవ్ బెంజాయేట్స్, బెంజామిడ్స్, సూల్ఫొనేట్స్ అండ్ సుల్ఫానో మైడ్ ఎస్ యుజింగ్ నోవెల్ లూయిస్ బేస్ డిఎమ్ఎపి అడక్ట్స్ అనే అంశం పై విస్తృత పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా లభించింది. రవికుమార్‌ఇప్పటివరకు రసాయన శాస్త్ర బోధనతో పాటు యూనివర్సిటీ బప్పంద అధ్యాపకులసంఘ నాయకుడిగామరియు పాలమూరు యూనివర్సిటీ పిఆర్‌ఓగా సేవలందిస్తున్నారు. రవికుమార్ డాక్టరేట్ వచ్చి పియు ఉపకులపతి లక్ష్మీకాంత్ రాథోడ్,ఓఎస్‌డి మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపల్ చంద్ర కిరణ్, వైస్ ప్రిన్సిపల్ కృష్ణయ్య అభినందించారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న జెసిబి, ట్రాక్టర్ పట్టివేత

**కెటిదొడ్డి,ఫిబ్రవరి9 ప్రభాతవార్త:** మండల పరిధిలోని శుక్రవారం మధ్యాహ్నం సమయంలో మల్లాపురం తండాలో అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు ఒక ట్రాక్టర్, ఒక జెసిబిలను కెటిదొడ్డి మండల పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి తగు చర్య నిమిత్తం తహసిల్దార్‌కు పంపనైనదని ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## అసెంబ్లీ ఆవరణలో ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యేలు

**నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి9 ప్రభాతవార్త:** కొడంగల్, నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు సాగురు ఇచ్చేలా అనుమతులు,సర్వే,ఇన్వెస్టిగేషన్, డిజైన్స్, పనులు చేపట్టేందుకు 2945.50 కోట్ల అంచనా వ్యయంతో పరిపాలన అనుమతులను మంజూరు చేసిన తెలంగాణ సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డికి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# గురుకుల ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) తిరుపతిరావు



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ (రెవెన్యూ)తిరుపతిరావు

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్ష (ఐదవ టీజీ సెట్ 2024)ను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్(రెవెన్యూ)తిరుపతిరావు ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఛాంబర్ లో పరీక్ష ఏర్పాట్లపై 11 సెంటర్ల చీఫ్ సూపరింటెంట్లతో మాట్లాడుతూ ఫిబ్రవరి 11 ఆదివారం నిర్వహించే టీజీసెట్ 2024 (గురుకులప్రవేశ పరీక్ష) పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రశ్నాపత్రాల్ని పరీక్షా కేంద్రాలకు పోలీస్ ఎస్కార్ట్ సాయంతో తీసుకెళ్లాని ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి లోతుపాట్లు ఉండకూడదని సూచించారు. ఇన్విజలేటర్లకు ముందస్తూ ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు ప్రయాణంలో ఇబ్బందులు ఏర్పాటు కలగకుండా ప్రత్యేక బస్సు సౌకర్యం, వేళ్లలో మార్పులు చేయాలనీ రవాణా శాఖ అధికారులు ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం,తాగునీటి సమస్యలు లేకుండాచూడాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల్లో మెడికల్ క్యాంపులనుఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్షకు 3777 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ సింహారెడ్డి,ఆర్ సి విద్యుల్లత, డిసిఓ రవీందర్,11 పరీక్ష కేంద్రాల చీఫ్ సూపర్డెంట్లు, పోలీసు, విద్యుత్, వైద్య శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

చదువుకుంటేనే బంగారు భవిత : డీఈఓ రవిందర్

**దేవరకద్ర,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదవుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రవిందర్ అన్నారు. విద్యాభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం దేవరకద్ర మండలం లక్ష్మిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డీఈఓ రవిందర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు గుణాత్మక విద్యనందించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ఉపాధ్యాయులు కంకణబద్ధులై పని చేసున్నారని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని ప్రతి ఒక్కరూ చదువులో రాణించాలని కోరారు. విద్యార్థులు ఓ లక్ష్యం ఏర్పరచుకుని దాని సాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. విద్యాభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఈసందర్భంగా ఆయన విద్యాభివృద్ధి వేదికనిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్ ప్రత్యేకంగా రూపొందించిన నీతి కథల కార్డులను డీఈఓ ఆవిష్కరించారు. చదువు ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జెఎన్‌టియు ప్రొ॥ డా.జయలక్ష్మి, ఎంఎంఓ దుంకుడు శ్రీనివాస్,సిఎంఓ బాలుయాదవ్, విద్యాభివృద్ధి వేదిక ప్రతినిధులు నరేందర్, సత్యనారాయణ, శివకుమార్, హేమచంద్రుడు, లత, ప్రాథమిక ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు వెంకటేశ్వర్లు, సల్వాచారి, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, మాజీఉపసర్పంచ్ నాగేష్‌గౌడ్, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, బాసిద్, కల్పన, గ్రామస్తులు, భాస్కర్‌రెడ్డి, చిన్నబాబు, బాలయ్య, వెంకట్రాములు పాల్గొన్నారు.



## సింగోటం రామన్నకు నివాళులర్పించిన నాయకులు



**కొల్లాపూర్,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్, బిజెపి నాయకులు సింగోటం రామన్న హత్యకు గురై మృతి చెందడంతో శుక్రవారం కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో రామన్న అంత్యక్రియలు నియోజకవర్గంలోని బడుగు, బలహీన వర్గాల నాయకుల ఆధ్వర్యంలో అశ్రునయనాల మధ్య పలువురు కన్నీటి పర్యంమయ్యారు. నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాలకు తనవంతు సహాయ, సహకారాలుఅందించి,పలువురి మన్ననలు పొందిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సింగోటం రామన్న అని హైదరాబాద్‌లో అనుమానాస్పదంగా హత్యకు గురికావడం జరిగింది.ఎంతో భవిష్యత్తు ఉన్న నాయకుడు రామన్న చిన్న వయసులో హత్యకు గురి కావడం పలువురిని మనుషులను కలిసివేసింది. శుక్రవారం నిర్వహించిన అంతి మ యాత్రలో పలువురు వివిధ పార్టీలకు చెందిన బడుగు బలహీన వర్గాల నాయకులు పాల్గొని నివాళులర్పించారు. నాయకులుసింగోటం రామన్న పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఏలేని సుధాకర్‌రావు, బీఎస్పీ నాగర్‌కర్నూల్ జిల్లా ఇంఛార్జి కారంగి బ్రహ్మయ్య, జిల్లా కార్యదర్శి విష్ణు, కొల్లాపూర్ అసెంబ్లీ ప్రెసిడెంట్ సుధాకర్, కాంగ్రెస్ ఏఐసిసి అధికార ప్రతినిధి కేతూరి వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు పగిడాల శ్రీనివాస్, వేణుగోపాల్‌యాదవ్, జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన బిసి సంఘం నాయకులు, అభిమానులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీరతో గొంతు నులిమి హత్య

- అక్రమ సంబంధమే హత్యకు దారితీసింది
- వివరాలు వెల్లడించిన సీఐ

**బాలానగర్, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** అక్రమ సంబంధమే హత్యకు దారితీసిన సంఘటన బాలానగర్ మండలంలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. బాలానగర్ మండలం నందారం గ్రామానికి చెందిన రాములమ్మ చిన్న కూతురు స్వప్నకు రాజాపూర్ మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన మీసాల రాజుతో 14ఏండ్ల కింద వివాహం జరిగింది. ఆమెకు ఇద్దరు ఆడపిల్లల సంతానం కలిగింది. ఆమె భర్త రాజు చనిపోవడంతో ఆమె రాఘవపూర్ గ్రామంలో నివాసం ఉంటూ కూలి చేసుకుంటూ ఇద్దరు పిల్లలతో కలిసి జీవిస్తున్నది. ఈక్రమంలో బాలానగర్ మండలం గుండేడు గ్రామానికి చెందిన శ్రీశైలానికి రెండు పెళ్లిల్లు కాగా వారంతా అతన్ని వదిలేసి వెళ్లిపోవడంతో ఒంటరిగా ఉంటున్నాడు. అతని చెల్లెలిని రాఘవాపూర్ గ్రామానికి ఇవ్వడంతో తరుచూ గ్రామానికి వెళ్లి వచ్చే వాడు. ఈక్రమంలో స్వప్నతో పరిచయం ఏర్పడింది. ఆమెకు మాయమాటలు చెప్పి నువ్వంటే ఇష్టమని, పిల్లలను మంచిగా చూసుకుంటానని చెప్పడంతో అతనితో కలిసి ఉండేందుకు ఒప్పుకున్నది. కొంత కాలం వారి సహజీవనం బాగానే సాగింది. వారి సహజీవనం గురించి స్వప్న తల్లికి తెలియడంతో శ్రీశైలాన్ని మందలించింది. అయినా అతను వినకుండా ఆమెకు ఫోన్ ఇచ్చి తరుచూ మాట్లాడేవాడు. దాదాపు రెండు వారాల కిందట తన పిల్లలు ఎదుగుతున్నారని చెప్పి ఇకమీదట కలవడం జరిగని చెప్పడంతో అతను జీర్ణించుకోలేదు. ఎన్ని విధాలుగా చెప్పినా వినకపోవడంతో ఆమెను చంపాలని నిర్ణయించుకుని పథకం ప్రకారం ఫిబ్రవరి 4న ఇంటికి వెళ్లి శారీరకంగా కలిసి తర్వాత తమె చీరును మెడకు చుట్టి గొంతు నులిమి చంపి మృతదేహాన్ని దుందుభీ వాగులో పడేశాడు. ఆమె సిమ్‌కార్డును నీటిలో పడేసి ఇంటికి వెళ్లాడు. ఫిబ్రవరి 7న శవంనీటిపై తేలియడడంతో గుర్తించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అతలు కథ వెలుగులోకి వచ్చింది. అతని మీద అనుమానంతో స్వప్న తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు పట్టుకెళ్తారని వేరే గ్రామాల్లో తలదాచుకున్నాడు. శుక్రవారం హైదరాబాద్ వెళ్తామని బాలానగర్ చౌరాస్తాలో నిలుచుండగా సీఐ తన టీంతో గుర్తించి పట్టుకున్నారు. మృతురాలి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు